విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శనివారం 26, అక్టోబరు -2024 4 పేజీలు

మాలకొండ అభివృద్ధి పనులపై సమీక్ష శాసనసభ్యులు ఇంటూరి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలో అయ్యవారిపల్లె పంచాయతీలో మాలకొండలో వెలసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు జరగవలసిన అభివృద్ధి పనులపై శుక్రవారం శాసన సభ్యులు ఇంటూరి. నాగేశ్వరరావు మాలకొండపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు..ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం జరగవలసిన అభివృద్ధి పనులపై ఆలయ ఈవో, ఎండోమెంట్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లతో మాట్లాడారు. మాలకొండపైకి వెళ్ళు మార్గంలో డబల్ రోడ్డు, కొండపైన అమ్మవారు గుడికి వెళ్ళు మార్గంలో నూతన మెట్ల నిర్మాణం, ఎవరైనా ప్రముఖులు పుణ్యక్షేత్రానికి వచ్చిన సమయంలో వేద పండితులచే ఆశీర్వచనం కొరకు నూతన రూమ్ ఏర్పాటు, భక్తుల వాహనాల పార్కింగ్ సదుపాయాలపై అధికారులు పలు సూచనలు చేశారు. మాలకొండ దిగువున ఉన్న చిన్న చిన్న వ్యాపారస్తుల కొరకు చిన్నచిన్న రూములతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదన తయారు చేయాలని అధికారులు ఆదేశించారు. అన్న ప్రసాద నిర్వహణలో సమస్యలు వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా. మల్లేశ్వరరావు గుర్రం మాల్యాద్రి కాకుమాని. హర్ష అధికారులు పాల్గొన్నారు.

హోటల్‌లో ఆకస్మిక తనిఖీ.. వెలుగులోకి దిమ్మతిరిగే నిజాలు

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చి నగరపంచాయితీ పరిధిలోని ఎస్.ఎస్ గ్రాండ్ హొటల్ నెలకొన్న వివాదంపై నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి సిరియస్ అయ్యారు. కష్టమర్ కొనుగోలు చేసిన ఫ్రైడ్ రైస్ నాణ్యత ప్రమాణాలపై ఫిర్యాదు మేరకు నగరంలోని జొన్నవాడ సెంటర్ లోని ఎస్.ఎస్ గ్రాండ్ హోటల్ పై అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖిల్లో కమిషనర్ నివ్వేరపోయే సంఘటనలు బయటపడ్డాయి.నిల్వ ఉంచిన చపాతీలు, రైస్, మసాలా దినుసులు, మాంసం పదార్థాలు గుర్తించారు.కిచిన్ పరిసర ప్రాంతాల్లో అశుభ్రత నెలకొనడం గమనించారు.దీంతో హొటల్ యజమాని శ్రీనివాసులు కి సీరియస్ వార్నింగ్ ఇవ్వడమే కాక నిల్వ ఉంచిన ఆహర పదార్థాలను స్వాధినం చేసుకోని నిర్విర్యం చేసారు.ఆహార నిల్వల్లో కనీస ప్రమాణాలు పాటించనట్లుగా కమిషనర్ గుర్తించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఆహర ప్రమాణాల్లో ,వంటగది? పరిశుభ్రత విషయంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహించినట్లు వెల్లడించారు. వెజ్, నాన్?వెజ్? పదార్థాలను ఒకే చోట నిల్వ చేసినట్లు పేర్కొన్నారు.అనంతరం జరిమానా విధించింది త్వరలోనే పుడ్ సేఫ్టీ అధికారులతో రైడ్స్ నిర్వహించారు.

ఉచిత ఇసుకబూటకం..చంద్రబాబు నాటకం : వైసీపీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కివైసీపీ జిల్లాఅధ్యక్షులుకాకాణి గోవర్ధన్ రెడ్డినియోజకవర్గాల నేతలతో కలిసి వినతి పత్రం అందజేశారు.నెల్లూరు వీఆర్సీ సెంటర్‌లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉచిత ఇసుక బూటకం..చంద్రబాబునాటకం పేరుతో విఆర్సిసెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలోజిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్సీలు చంద్రశేఖర్ రెడ్డిమేరిగా మురళి, మాజీఎమ్మెల్యేలు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, మేకపాటి విక్రమ్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, కిలివేటి సంజీవయ్య, నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి, కందుకూరు ఇంచార్జ్ బుర్ర మధుసూదన్ యాదవ్, ఉదయగిరి ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డివైసీపీ సీనియర్ నాయకులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని నియోజక వర్గాల, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు,పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.విఆర్ సి సెంటర్ నుంచి చంద్రబాబు నాయుడు బుద్ధిమారాలి..ఉచిత ఇసుక సామాన్యులకు అందాలి అనే నినాదాలతో కలెక్టరేట్ వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన సభలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి,నెల్లూరునగరఇన్చార్జ్ ఎమ్మెల్సీపర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,ఆనం జయకుమార్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మేకపాటి విక్రమ్ రెడ్డి, కిలివేటి సంజీవయ్య, ఖలీల్అహ్మద్, ఎల్లసిరిగోపాల్ రెడ్డిలతో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తన విధానాలను మార్చుకోకపోతే భవిష్యత్తులో పెద్దఎత్తునఉద్యమిస్తామని హెచ్చరించారు. చంద్రబాబునాయుడు ప్రజలకు ఎన్నో హామీలు గుప్పించి ఈ రోజు అధికారంలోకి వచ్చి ఆ హామీలన్నీ విస్మరించాడన్నారు.నేడుఉచిత ఇసుక అని చెప్పి నప్పటికీ సామాన్య ప్రజలకు ఉచితఇసుక అందడం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలునాయకులు లిక్కర్ షాపులుఏర్పాటు చేస్తూ మహిళలను కన్నీటి పాలు చేస్తున్నారన్నారు. తెలుగుదేశంపార్టీలో ప్రజాప్రతి నిధులే ఈవిధమైనవిధానాలు అవలంబిస్తుంటే ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉచితఇసుక,మద్యం షాపులు రెండు తెలుగు దేశం పార్టీ నాయకుల కనుసన్న లోనే నడుస్తున్నాయని తెలిపారు. ఇసుకఅందక సామాన్యులతోపాటు భవన నిర్మాణకార్మికులకు కూడా పనులు లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. తెలుగుదేశం పార్టీనేతలు ఇసుకను ఇతరరాష్ట్రాలకు అమ్ముకుంటూ పెద్దఎత్తున దోపిడీకి తెరలేపుతున్నారనిన్నారు.

2

చట్ట ప్రకారం బాలలకురక్షణకల్పించాలి : బి పద్మావతి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: రాజ్యాంగ వ్యవస్థలోఉన్న అన్నిచట్టాలనుసమర్థవంతంగా అమలుచేసిజిల్లాలోబాలల సంరక్షణకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ బి పద్మావతి సూచించారు. శుక్రవారం ఉదయం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జిల్లాలో బాలల సంరక్షణకు చేపడుతున్న వివిధ కార్యక్రమాల పురోగతిపై మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో కమిషన్ చైర్‌పర్సన్ పద్మావతి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెమీడియాతో మాట్లాడుతూచిన్నారులమానసిక, శారీరక ఎదుగుదలతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలుప్రత్యేక కార్యాచరణతో పనిచేస్తున్నట్లు చెప్పారు. బాలల సంరక్షణే లక్ష్యంగా అనేక వ్యవస్థలు పనిచేస్తున్నాయన్న చైర్‌పర్సన్ అన్ని వ్యవస్థలు కూడా బాల కార్మిక వ్యవస్థను నిర్మూలన, బాలల అపహరణ,బాలికల అత్యాచారాలువంటి అమానవీయసంఘటనలు జరగకుండా సమర్థవంతంగా,బాధ్యతా యుతంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. జిల్లాలో సుమారు 60మంది బాలలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించినట్లు ఆమె చెప్పారు. బాలల సంరక్షణ కేంద్రాలు, బాలసదన్‌లు,శిశు గృహాలో వుంటున్నఅనాథచిన్నారులను వారితల్లి దండ్రుల చెంతకు చేర్చే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.

అతితక్కువ ఖర్చుతోనే మోకాలి మార్పిడి ఆపరేషన్లు:అపోలో

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు : అతితక్కువ ఖర్చుతోనే రోబోటిక్ సహాయంతో మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలను నిర్వహిస్తున్నట్లు నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు వెల్లడించారు. హాస్పిటల్ లో శుక్రవారం జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో అపోలో హాస్పిటల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్ మాట్లాడుతూ నెల్లూరు అపోలోహాస్పిటల్లోఇప్పటివరకు దాదాపుగా 3 వేలకు పైగా మోకాలు మార్పిడి ఆపరేషన్లు, రోబోటిక్ సర్జరీతో దాదాపు300కు పైగా ఆపరేషన్లుచేసినట్లు తెలిపారు.రోబోటిక్ మోకాలి మార్పిడి ఆపరేషన్లు చేయించుకునే వారికి దానికి అవసరమైన పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఆర్థోపెడిక్ సీనియర్ సర్జన్లు డాక్టర్ వివేకానంద రెడ్డి,డాక్టర్ శిధర్ రెడ్డిలుమాట్లాడుతూ రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా చేయడంలో నెల్లూరు అపోలో హాస్పిటల్ అగ్రగామిగా ముందుకు వెళుతుందని చెప్పారు.ఈ నేపధ్యంలోనే నెల్లూరు అపోలో హాస్పిటల్ లోరోబోటిక్ సాయంతోమోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రోబోటిక్ సాయంతోచేసే శస్త్ర చికిత్సలు 100శాతంఖచ్చితత్వంగాఉంటాయనిపేర్కొన్నారు.అంతేకాకుండాఅతితక్కువ రక్త స్రావంతో పాటూ శస్త్ర చికిత్సకు సంభందించిన మచ్చలుకూడా ఉండవన్నారు. శస్త్ర చికిత్స తర్వాత నొప్పి కూడాచాలాతక్కువగాఉంటుందని,వేగంగాకోలుకోవచ్చుననిచెప్పారు.శస్త్ర చికిత్స తర్వాత హాస్పిటల్ లో ఎక్కువ రోజులు కూడా ఉండాల్సిన అవసరం లేదని వైద్యులు వెల్లడించారు. రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స 100 శాతం సురక్షితమని, నెల్లూరు అపోలో హాస్పిటల్ లో అందుబాటులో ఉన్న ఈ శస్త్ర చికిత్సలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తిచేశారు.ఈ విలేకరుల సమావేశంలో వారితో పాటు ఆసుపత్రియూనిట్ హెడ్ బాలరాజుతదితరులు పాల్గొన్నారు.

ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి జై అంటున్న అధికారయంత్రాంగం.!

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాలెం: పలు శాఖల అధికారులు ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వానికి జేజేలు కొడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ నడుస్తోంది ఈ నేపథ్యంలో అది పేరుకే ప్రజాస్వామ్య వ్యవస్థ ఇక్కడ అధికార పార్టీ నాయకులు చేతుల్లో కి వెళుతుంది అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధ్యక్షత తరహా పాలనలో అయితే తప్పు తప్పుగా ఒప్పు ఒప్పుగా పరిపాలన సాగుతోందని తెలుస్తోంది. ఫారెన్ కంట్రీస్‌లో ఒకే విధానం కొనసాగిస్తున్నట్లు కూడా చెప్పకనే చెప్పవచ్చును. అక్కడ తప్పు చేస్తే ఏ పొరపాటుకు తగిన శిక్ష వాళ్లు విధించి అమలు పరుస్తారని కూడా చెప్పకనే చెప్పవచ్చును అభివృద్ధి చెందిన దేశాలుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంటున్న ఆ దేశాలను గురించి మనం నేర్చుకోవాల్సింది చాలా ఉందని మేధావులు అంటున్నారు. ఈ నేపథ్యంలో భారత దేశంలో పేరుకే ప్రజాస్వామ్య వ్యవస్థ ఇంకోరకంగా ఇక్కడ పరిపాలన వేరే విధంగా ఉంటుంది అనేది మేధావుల ప్రశ్న ముఖ్యమైన విషయం బాగా చదువుకున్న మేధావులుగా ఉన్నవారు ఎన్నికల్లో పోటీ చేసి గెలిస్తే వారి మేధస్సు భారతదేశం దేశంలో ఎంతగానో ఉపయోగపడి అటు దేశం ఇటు రాష్ట్రాలు అభివృద్ధి చెందే అవకాశం ఉన్నట్లు కూడా చెప్పకనే చెప్పవచ్చు. ఇలా జరిగితే భారతదేశం అభివృద్ధి చెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు కూడా రాజకీయ విశ్లేషకులు భావనగా చెప్పవచ్చును అయితే ఈ భారత దేశంలో భిన్నత్వం లో ఏకత్వం అనే మానవుడి పేరుకే ప్రకటనలకే పరిమితం అవుతుంది అనే ఆరోపణలు వస్తున్నాయి కానీ కార్యాచరణకు నోచుకోవడం లేదు అనేది ఇక్కడ ముఖ్యంగా ప్రస్తావించుకో వచ్చు అలాగే ప్రత్యేకించి భారతదేశం సాంప్రదాయాలు సంస్కృతి పెట్టింది పేరుగా నిలుస్తోంది అయితే ఇదంతా బాగానే ఉన్నప్పటికీ దేశంలో కుల మత వర్గాల పిచ్చి రోజురోజుకు ముదిరిపోతుంది అన్న చర్చకూడా జరుగుతోంది ఇక్కడ ఓసీలు అనబడే వాళ్ళు కేవలం తక్కువ పర్సంటేజీలు ఉన్నారు అయినా వారి పరిపాలన మూడు పువ్వులు ఆరు కాయలుగా గ్రామం నుంచి మండలం జిల్లా రాష్ట్రం దేశంలో జరుగుతున్నది అనే విషయం వాస్తవంగా చెప్పుకోవచ్చు ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం చేపట్టిన ఎమ్మెల్యేలు కావచ్చు ఎంపీలు కావచ్చు ముఖ్యమంత్రి ప్రధాన మంత్రులు కావచ్చు వారు చేయవలసినదల్లా ప్రజాసేవ మాత్రమే అని చెప్పకనే చెప్పవచ్చును. ఇదంతా ఒక రకమైతే బాగా చదువుకుని అదృష్టం వరించి ప్రభుత్వ ఉద్యోగాల్లో విధులు నిర్వహిస్తున్న చాలా భాగం అధికారులు సమయస్ఫూర్తిగా అధికార పార్టీకి లోబడి పరిపాలన సజావుగా సాగిస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నట్లు కూడా విశ్వసనీయంగా తెలుస్తోంది. ఈ ప్రభుత్వంలో అర్హత కలిగిన పేదవాడు నేరుగా అధికారి దగ్గరకు వెళ్లి పని చేయించుకో లేకుండా పోతున్న పరిస్థితిని కూడా మనం ప్రస్తావించుకోవచ్చు బ్రదర్ పని చేపించుకో లేకుండా ఉన్న పరిస్థితి నెలకొందని పలు వర్గాల వారు చర్చిం చుకున్నారు. ప్రజలు ఏదో ఒక నాయకుడి దగ్గరికి వెళ్లి మొరపెట్టుకొని మాకు ఈ పని అవసరమని చెప్పినా కూడా వారు వారికి సంబంధించిన వ్యక్తులకే పని చేసి పెట్టే పరిస్థితి ఈరోజు నెలకొని ఉంది ప్రభుత్వ అధికారులు తమ విధులను ధైర్యంగా నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేయగలిగితే అంతకంటే భాగ్యం వారికి ఇంకొకటి లేదు అని ప్రజల్లో చర్చ జరుగుతుంది. రాజకీయ నాయకులు ఐదు సంవత్సరాలలో మాత్రమే పరిపాలనలో ఉంటారు కానీ ప్రభుత్వ ఉద్యోగులు 62 సంవత్సరాలు రిటైర్మెంట్ స్టేజి వరకు విధులు కొనసాగిస్తూ ఉంటారు అయితే ప్రభుత్వ అధికారులైన పలు శాఖలలో నీతి నిజాయితీగా వివరించగలిగితే సమాజం బాగుపడి పేదల బతుకులు వెలుగులు నింపే అవకాశం ఉందని కూడా చెప్పకనే చెప్పవచ్చు.అధికారులు తమ తమ విధులను న్యాయ బద్ధంగా నిజాయితీతో వివరించాలి. పలు శాఖల ప్రభుత్వ అధికారులు ప్రజలకు న్యాయం చేస్తారా లేదా అధికార పార్టీకి దాసోహం అవుతారనేది వేచి చూద్దాం మరి.

ఉచిత ఇసుకబూటకం..చంద్రబాబు నాటకం : వైసీపీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిసామాన్యుడికిఉచితఇసుక అందేవరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటంసాగిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో తెలుగుదేశంపార్టీ ఇచ్చినప్రతి హామీనిఅమలు చేయాలి కాని పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపెద్ద ఎత్తునఉద్యమిస్తుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని నియోజకవర్గాల సీనియర్ నాయకులు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లోప్రత్యేక దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు : జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల సంక్షేమానికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని రాష్ట్రంలో బాలల హక్కుల పరిరక్షణకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ బి.పద్మావతి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సంక్షేమ శాఖల అధికారులతో వసతి గృహాల సంక్షేమ అధికారులు, వార్డెన్లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2000 సంవత్సరంలో పిల్లల సంరక్షణ చట్టాన్ని ప్రభుత్వం అమల్లోకి తీసుకురావడంజరిగిందన్నారు.రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో పిల్లలు అనేక హింసలకు, మానసిక వేధింపులకుగురవుతున్నారన్నారు రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో అధికారులు పిల్లలను ప్రత్యేక శ్రద్ధతో చూడాలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో ఉండే పిల్లలకు పాఠశాలల్లో పాఠ్యాంశాలతో పాటు బాలల చట్టాలపై కూడా అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో తప్పనిసరిగా ఫిర్యాదుల బాక్సులను ఏర్పాటు చేయాలని అని చెప్పారు. సంక్షేమ వసతి గృహాల్లో పిల్లలకవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ప్రమీల, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ప్రసన్న, సంక్షేమ వసతి గృహాల అధికారులు హాస్టల్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అమరవీరుల సంఘీభావ ర్యాలీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కందుకూరు పట్టణంలోని పోలీసుల అమరవీరుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా కందుకూరు సబ్ డివిజనల్ అధికారి సిహెచ్. వి బాలసుబ్రమణ్యం, సర్కిల్ ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద నుంచి ఎన్టీఆర్ బొమ్మ వరకు సంఘీభావ ర్యాలీ జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారు అంటే పోలీసులు శాఖ ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు.. వారి విధుల నిర్వహణలో తమ కుటుంబాలకు సైతం దూరంగా ఉండి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరూ పోలీస్ విధులకు సహకరించే మనస్తత్వం కలిగి ఉండాలని ప్రజలను కోరారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం లో పోలీసులు శాంతి భద్రతను కాపాడటం తో పాటు, సమాజంలో ప్రతి ఒక్కరికి తాము అండగా ఉన్నామనే విధంగా తమ సేవలను అందజేస్తున్నారని కొనియాడారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం పోలీసు వ్యవస్థని మరింత బలోపేతం చేసి ప్రజలకు అనేక సేవలు అందించేలా కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు..ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్‌ను అభినందించిన ఎస్పీ కృష్ణ కాంత్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :9వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ గేమ్స్ -2024లో రెండవ బహుమతి సాధించిన కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎం రాజశేఖర్ ను నెల్లూరు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ శుక్రవారం అభినందించారు. రైతు కుటుంబంలో జన్మించిన మస్తాన్ రెడ్డి కుమారుడు రాజశేఖర్ కు పెన్ కాక్ సిలాట్ విభాగంలో రెండవ స్థానం సాధించిన సందర్భంగా సిల్వర్ మెడల్, సర్టిఫికెట్, రెండు లక్షల నగదు, రెండు ఇంక్రిమెంట్లు ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఇంతకుముందు ఆంధ్రప్రదేశ్ డిజిపి రాజశేఖర్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ జూన్ 24 నుండి 30 వరకు అస్సాం పోలీస్ ఆధ్వర్యంలో గౌతమిలో తొమ్మిదవ ఆల్ ఇండియా పోలీస్ జూటోకస్టర్ గేమ్స్ -2024 దేశవ్యాప్తంగా పోలీసులకు నిర్వహించిన పోలీస్ గేమ్స్ నందు కందుకూరు రూరల్ హెడ్ కానిస్టేబుల్ ఎం రాజశేఖర్ కు సిల్వర్ మెడల్ రావడం నెల్లూరు జిల్లా పోలీస్ వారికి ఎంతో గర్వకారణం అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కి మొత్తం తొమ్మిది పతకాలు రాగా అందులో మూడు నెల్లూరు జిల్లా పోలీస్ కు రావటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఇంకా బాగా తర్ఫీదు పొందాలని తదుపరి నిర్వహించే క్రీడల్లో పాల్గొని మరిన్ని పథకాలు సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు. అదేవిధంగా క్రీడాకారులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలను సాధించి నెల్లూరు జిల్లా పోలీసు వారి కీర్తి ప్రతిష్టలు రాష్ట్ర వ్యాప్తంగా ఇనుమడింప చేయాలని ఎస్పీ కృష్ణ కాంత్ అన్నారు.

నారాయణ ఆసుపత్రికి రూ.5లక్షలు జరిమాన.!

వినియోగదారుల కోర్టు ఆదేశం

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు: వైద్యుల నిర్లక్ష్యంపైగురువారం ఉమ్మడినెల్లూరుజిల్లావినియోగదారుల కోర్టున్యాయమూర్తి జింకా రెడ్డి శేఖర్తీర్పు ఇచ్చారు. ఓరోగిపట్లనిర్లక్ష్యంగావ్యవహించి అరచేతి పక్షవాతానికి కారణమైనట్లు నిర్ధారించి.. బాధితుడికి 5 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలంటూ నెల్లూరు నారాయణ హాస్పిటల్ యాజమాన్యాన్నిఆదేశించారు. వివరాల్లోకివెళితేకొడవలూరుకు చెందిన షేక్ మక్సూద్ భవన నిర్మాణ కూలిగా జీవనం సాగించేవాడు. 2009 నవంబరు 28న పని చేస్తుండగా కింద పడటంతో నెల్లూరు నారాయణ ఆసుపత్రి లోచేరాడు. అతడిని పరీక్షించినతరువాత వైద్యుడు శస్త్ర చికిత్స చేసుకోవాలని సూచించగా. డిసెంబర్ 1న లాంగ్ బోన్ ఫ్రాక్చర్‌కు శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. 2009 డిసెంబర్ 12 న డిశ్చార్జ్ అయ్యాడు. డిశ్చార్జ్ తరువాత విపరీతమైన చేతి వాపు, నొప్పితో ఫిబ్రవరి నెలలో నారాయణ హాస్పిటల్‌కు వెళ్ళగా పరీక్షించిన తరువాత బాధితుడికి రేడియల్ నరాల యొక్క న్యూరోప్రాక్సియా వచ్చిందని నిర్ధారించారు. ఇంకోసారి శస్త్రచికిత్స చేయాలని సూచించగాబాధితుడు 2010 ఫిబ్రవరి 26న మరలా రెండవ సారి శస్త్ర చికిత్స చేయించుకున్నాడు.రెండవ సారిశస్త్ర చికిత్స చేయించుకున్న తరువాత కూడా ఫలితం లేకపోయింది. బాధితుడికి అరచేతి పక్షవాతం వచ్చింది. ఆ తరువాత అదే ఆసుపత్రిలో ఫిజియోథెరపీ చేయించుకున్నా ఫలితంలేకపోవడంతో బాధితుడు వినియోగదారుల కోర్టును ఆశ్రయించాడు.మొదటి శస్త్ర చికిత్స తరువాత వైద్యుడు సూచించిన జాగ్రత్తలు, నియమాలు పాటించకపోవడంతో బాధితుడుకు న్యూరో ప్రాక్సియా వచ్చిందని ఆసుపత్రి సూపరింటెండెంట్, రెండవ శస్త్ర చికిత్స చేసిన వైద్యుడు కోర్టుకు తెలిపారు. రెండవ శస్త్ర చికిత్సకు ముందు బాధితుడికి శస్త్ర చికిత్స తరువాత కాంప్లికేషన్స్ వస్తాయని వివరించి హై రిస్క్ కన్సెంట్ ఫార్మ్ మీద బాధితుడి, అతని భార్య వద్ద నుండి సంతకం తీసుకున్న తర్వాతే చికిత్స చేశామని, శస్త్ర చికిత్స చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకున్నామని అయినా కాంప్లికేషన్స్ వచ్చాయని తెలిపారు. న్యాయమూర్తి కేసు షీట్స్, ఆపరేషన్ నోట్స్, హై రిస్క్ కన్సెంట్ ఫార్మ్ లను కోర్టులో సమర్పించమని అడగగాఆసుపత్రి యాజమాన్యం సమర్పించలేదు. మొదటి శస్త్ర చికిత్స చేసిన వైద్యుడు విచారణకు హాజరు కాలేదు. ఆసుపత్రి యాజమాన్యం బాధితుడి పై చేసిన నిందలను డాక్యుమెంట్ లద్వారా నిరూ పించ లేదనితీర్పులో పేర్కొ న్నారు. బాధితుడు కోర్టుకు సమర్పించిన మెడికల్ ఒపీ నియన్,ఆంధ్ర ప్రదేశ్ ప్రభు త్వం జారీ చేసిన వికలాంగుల సర్టిఫికెట్, గుర్తింపు కార్డును పరిశీలించిన న్యాయమూర్తి రెడ్డి శేఖర్ ఆపరేషన్ తరువాత వైద్యుల నిర్లక్ష్యంతో వచ్చిన ట్రామా వల్లనే బాధితుడికి అరచేతి పక్షవాతం వచ్చిందని నిర్ధారించాడు. 5 లక్షలు జరిమానాబాధితుడు నారాయణ ఆసుపత్రిలో మందులకు, శస్త్ర చికిత్స తరువాత చేసుకున్న ఫిజియోథెరపీకు రూ. 1,490లు చెల్లించినట్లు బిల్లులు సమర్పించాడు. దీంతో బాధితుడి వద్ద నుంచి తీసుకున్న రూ. 1, 490,శారీరక, మానసిక వేదనకుగాను బాధితుడికి5 లక్షలమొత్తం రూ. 5,01.490లు నష్ట పరిహారం, కోర్టు ఖర్చుల నిమిత్తం10 వేలు బాధితుడికి చెల్లించాలని గురువారం నెల్లూరు నారాయణ ఆసుపత్రి యాజమాన్యాన్నిఉమ్మడి నెల్లూరుజిల్లా వినియోగదారుల కోర్టు న్యాయమూర్తి జింకా రెడ్డి శేఖర్ఆదేశిస్తూ తీర్పు వెలువరించారు. 45 రోజుల్లో పరిహారం చెల్లించకపోతే తీర్పు వెలువడిన తేదీనుంచి 9 శాతం వడ్డీతో మొత్తాన్ని చెల్లించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.తీర్పు కార్యక్రమంలో సభ్యురాలు బాలసుధ పాల్గొన్నారు.

ఉల్లాస్ కార్యక్రమంపై అవగాహన

విశాలాంధ్ర-కావలి: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ప్రారంభించిన అక్షరాస్యతా కార్యక్రమం ఉల్లాస్ 2024 -25 ఆర్థిక సంవత్సరంలో అమలు చర్యలకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మండలంలోని 40 సంఘాల విఓ ఏలు,సి.సి లకు శుక్రవారం వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ కార్యక్రమంపై అవగాహనా కార్యక్రమం జరిగింది.కావలి మండలం లోని 40 సంఘాలలో ఉన్న 15 సంవత్సరాల వయసు దాటిన నిరక్ష రాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా చేయడానికి ప్రారంభించిన ఉల్లాస్ కార్యక్రమంలో గుర్తించబడిన 726 మంది నిరక్షరాస్యుల సర్వే వివరాలు సేకరించి ఉల్లాస్ యాప్‌లో నమోదు చేయడం గురించి సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీదేవి, వయోజన విద్యాశాఖ కావలి డివిజన్ పర్యవేక్షకులు ఓ.నారాయణ రావు,వెలుగు పథకం ఏరియా కోఆర్డినేటర్, కావలి మండలం ఏపీఎం కృష్ణా రావు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు :ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కందుకూరు పట్టణంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు అవగాహన, కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుముందుగా దివంగత నేత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. శనివారం 26వ తేదీ నుంచి సభ్యత నమోదు ప్రారంభమవుతుందని పార్టీ బలోపేతానికి ఈ సభ్యత్వ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు..ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందు చూపుతో పార్టీ కార్యకర్తల కోసం సభ్యత్వం కార్యక్రమం తీసుకువచ్చారని తెలిపారు. సభ్యత్వం తీసుకున్న తర్వాత కార్యకర్త దురదృష్టవశాత్తు మరణం సంభవిస్తే కార్యకర్త కుటుంబానికి ప్రమాద బీమా కింద గతంలో 2 లక్షల ఉండగా ప్రస్తుతం ప్రమాద బీమాను 5 లక్షల పెంచడం జరిగిందని, సహజంగా మరణించినచో మట్టి ఖర్చులకు 10 వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు.సభ్యత్వ నమోదు కార్యక్రమంలో క్రియాశీలకంగా పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత లభిస్తుందని ఎమ్మెల్యేతెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, కంద్రా మాల్యాద్రి, పార్టీ నాయకులు షేక్ రఫీ, చిలకపాటి మధుబాబు, పట్టణ గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

రైల్వే కన్సల్టేటివ్ కమిటీ సభ్యునిగా పాతపాటి నియామకం..

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది పాతపాటి వెంకట రమణారెడ్డి విజయవాడ డివిజన్ పరిధిలోని కావలి రైల్వే కన్సల్టేటివ్ కమిటీ సభ్యునిగా నియామకం పట్ల శుక్రవారం కావలి బిజెపి నేతలు, జనసేన నేతలు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ కావలి పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది పాతపాటి వెంకట రమణారెడ్డి కావలి రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యునిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీకి దీర్ఘకాలంగా సేవలందించింది నందుకు గాను పార్టీ పెద్దలు గుర్తించి కన్సల్టెంట్ సభ్యునిగా నియమించటం సంతోషంగా ఉందని తెలిపారు. రైల్వే స్టేషన్ అభివృద్ధికి పాతపాటి వెంకట రమణారెడ్డి కృషి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మద్ది శెట్టి నరేంద్ర , పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్, కూరాకుల సవీంద్ర, దేవేండ్ల రాకేష్ ,జనసేన పార్టీ సీనియర్ నాయకులు పాలడుగు వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ 29వ వార్డు ఇన్చార్జి జానీ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సెంటర్లో ఆయుర్వేద వైద్య శిబిరం

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి పంచాయతీ పరిధిలోని గమల్లపాలెం అంగన్వాడీ సెంటర్లో శుక్రవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ పి విజయ్ కుమారి ఆయుర్వేద మందులు, ఉపయోగాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమావతి అయోడిన్ ఉప్పు, మునగాకు ఆకుకూరలు, కరివేపాకు వాటి ఉపయోగాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఆర్ పద్మావతి, చిన్నారుల తల్లులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడండి : వ్యవసాయ శాఖ

విశాలాంధ్ర - కావలి రూరల్ : ఖరీఫ్ సీజన్ మొదలవడంతో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుని రైతంగానికి అందించే విధంగా డివిజన్ పరిధిలోని అన్ని మండలాల వ్యవసాయ అధికారులు సమాయత్తం కావాలని కావలి వ్యవసాయ శాఖ ఏడిఏ చల్ల నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం కావలి వ్యవసాయ శాఖ కార్యాలయంలో కావలి వ్యవసాయ శాఖ ఏడిఏ నాగరాజు అధ్యక్షతన కావలి డివిజన్ పరిధిలోని అల్లూరు బోగోలు దగదర్తి కావలి మండలాల వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ నాగరాజు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ రావడంతో రైతంగం సాగుకు సిద్ధమవుతుంటారు. వారికి కావలసిన వరి వంగడాలు ఎరువులు రాయితీపై అందజేసేందుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందస్తుగా జాగ్రత్తలు పడాలని సూచించారు. ముందుగా చెరువులోని నీటి పొజిషన్ తెలుసుకోవాలి. వ్యవసాయ సాగుకు రైతులు వేసుకునే అన్ని రకాల వరి వంగడాలను అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలి. ఏపీ సీడ్స్ కార్పొరేషన్ నెల్లూరు నుండి విత్తనాలు తెప్పించుకుని రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని సూచనలు అందజేశారు. పురుగుమందులు, విత్తనాలు నాణ్యత ప్రమాణాల కోసం నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించాల్సిందిగా సూచించారు. కావలి డివిజన్ మొత్తం విత్తనాలకు 147 నమూనాలు తీయాలి. పురుగుమందులకు 104 నమూనాలు సేకరించాలి. ఏరువురు దగ్గరికి వచ్చేసరికి 125 నమూనాలు సేకరించాలి. అదేవిధంగా ప్రతి మండల వ్యవసాయ అధికారులకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునే విధంగా విధి నిర్వహణ సాగించాలని కావలి వ్యవసాయ ఏడిఏ చల్లనాగరాజు తెలిపారు. ఈ సమావేశంలో నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు మాలలు కృషి చేయాలి

విశాలాంధ్ర-వలేటివారి పాలెం :మండలం, శింగమనేనిపల్లి గ్రామం నందు గురువారం 54వ మాలల చైతన్య సభ నిర్వహించగా, కట్టా. శ్రీనివాసులు సభాధ్యక్షత వహించగా, కందుకూరు నియోజకవర్గ మాల ఉద్యోగుల సంఘ అధ్యక్షులు ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు చిడితోటి. శ్రీరాములు మాల ఉద్యోగుల సంఘ గౌరవధ్యక్షులు మాల ఉద్యోగుల సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా. రమేష్, మాల ఉద్యోగుల సంఘ జాయింట్ సెక్రటరీలు పొనుగోటి. రామారావు చల్లాపల్లి.బాబురావు మాల ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షులు బీరకాయల. మాధవ మాలమహానాడు నాయకులు వెంకటేశ్వర్లు శింగనమనేని పల్లి గ్రామ మాజీ సర్పంచ్ యరమల. మాల్యాద్రి, గ్రామ వైస్ సర్పంచ్ కట్టా. లక్ష్మయ్య, కో -ఆర్డినేటర్ చనమాల కోటేశ్వరరావులు జాతి ప్రజలకు, రిజర్వేషన్ ల వర్గీకరణ, క్రిమిలేయర్ లు అమలు జరిగితే షెడ్యూల్డ్ కులాలు ఏమి నష్టపోతారో అలాగే రాజ్యాంగ పరిరక్షణ కోసం జాతి ప్రజలు క్రియాశీలకంగా, అంబేద్కర్ ఆలోచనలతో ఉద్యమంలో పాల్గొని ఫలితాలు సాధించుటలో భాగస్వాములు కావాలని అలాగే నవంబర్ 17న కందుకూరులో జరుగు హలో మాల - ఛలో కందుకూరు మాలల మహా గర్జన బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, మిత్రులు కసుకుర్తి.నవరత్నం కట్టా. మాధవ. శ్రీను. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, విద్యార్థులు పాల్గొని సభను విజయవంతం చేశారు.అలాగే నవంబర్ 17న కందుకూరులో జరుగు మాలల మహాగర్జన బహిరంగ సభకు శింగమనేని పల్లి గ్రామం నుంచి అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని గ్రామస్తులు ప్రజలకు సూచించారు.

పశు గణన కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-మనుబోలు:పశు గణన పూర్తి చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పశు సంవర్ధక శాఖకు బడ్జెట్ కేటాయింపులు దోహదపడుతుందని పశు సంవర్ధక శాఖ ఏడీ గురువా రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మనుబోలులో పశు గణన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి పశువుల గణన చేయడం జరుగుతుందని, ఇంటికి వెళ్లిన సిబ్బంది ఆ ఇంటి గోడకు స్టిక్కర్ అంటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 2025 వరకు నెలాఖరు వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మనుబోలు మండలంలో 11293 కుటుంబాలు ఉన్నాయని, ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి, మాజీ ఎంపిపి చేరెడ్డి పట్టాభిరామిరెడ్డి, విజయ డైరీ అధ్యక్షుడు పచ్చిపాల శ్రీకాంత్, పశు సంవర్ధక శాఖ గణాధికారిని గౌతమి, సిబ్బంది హమీద్ తదితరులు ఉన్నారు.

కబ్జాదారుల నుండి నా భూమిని కాపాడండి

విశాలాంధ్ర -కావలి: నిరుపేద కుటుంబానికి చెందిన భూమిని దౌర్జన్యంతో ఇద్దరు వ్యక్తులు దర్జాగా కబ్జా చేసి, ఆ కుటుంబాన్ని వారి భూమి పరిసరాల్లోకి వెళ్లకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్న వైనం ఇది. ఈ విషయాన్ని భాధితురాలైన వృద్ధురాలు స్వయంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన చర్యలు తీసుకొని భాధితురాలికి న్యాయం చేయాలని నేరుగా తహశీల్దార్‌కు సూచించినప్పటికీ నేటి వరకు చర్యలు తీసుకోలేదు. భాధితురాలి కథనం మేరకు అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కావలి మండలం చెన్నాయపాలెం గ్రామానికి చెందిన మగ్రి శేషమ్మ కు ఆ గ్రామంలో సర్వే నెంబర్ 509/1 లో 2.68 భూమి ఉంది. ఆ భూమికి ప్రభుత్వం జారీ చేసిన పట్టా ఉండటంతో, శిస్తు కూడా చెల్లిస్తోంది. కాగా ఈ భూమి ని మాధవయ్య, బాబు అనే ఇద్దరు వ్యక్తులు దౌర్జన్యంగా వారి స్వాధీనంలోకి తీసుకున్నారు. అలాగే భూమిలో కబ్జాదారులు సాగు కూడా చేసుకుంటున్నారు. తన భూమిలో తాను ఎన్నిసార్లు వెళ్లడానికి ప్రయత్నించినప్పటికీ, సదరు వ్యక్తులు తనపై దౌర్జన్యం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని భాధితురాలు వాపోయారు. ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణా రెడ్డిని కలిసి ఈ విషయం ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పం దించి తనకు న్యాయం చేయాలని తహసీల్దార్ కు చెప్పారని ఆమె తెలిపారు.అయితే తహసీల్దార్ మాత్రం దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన భూమిని దౌర్జన్యంగా స్వాధీనం చేసుకొని సాగు చేసుకుంటున్న వారి నుంచి విముక్తి కల్పించాలని తహసీల్దార్, ఆర్ఐ, వీఆర్వో లను భాధితురాలు వేడుకుంటుంది. ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తనకు న్యాయం చేస్తారనే ఆశతో ఉన్నానని ఆమె చెప్పారు.

పిడూరులో తాగునీటి కష్టాలు

విశాలాంధ్ర -మనుబోలు:గత 15 రోజులుగా త్రాగు నీరు లేక అవస్థలు పడుతూ సమస్యను పట్టించుకునే వారు లేకపోవడంతో 50 గిరిజన కుటుంబాల వారు సచివాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన సంఘటన శుక్రవారం మనుబోలు మండలంలోని పిడూరు గ్రామంలో జరిగింది. శుక్రవారం గిరిజనులు మీడియాతో మాట్లాడుతూ గత 15 రోజులుగా పంచాయతీకి సంబంధించిన తాగునీటి కుళాయిలు లో నీరు రావడంలేదని తాము త్రాగునీటి కోసం చాలా దూరం వెళ్లి రావలసి వస్తుందని దీంతో పనులకు వెళ్లలేక పూట గొడవ పరిస్థితి ఏర్పడిందని ఇకనైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి పంచాయతీ కుళాయిలకు త్రాగు నీరుసక్రమంగా సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయం పై పంచాయతీ కార్యదర్శి అంకయ్యను వివరణ కోరగా కొంతకాలం క్రితం తాగునీటి సరఫరా చేసే ప్రాంతంలో ట్రాన్స్ఫారం కాలిపోవడంతో త్రాగు నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడిందని ప్రస్తుతం కొత్తగా ట్రాన్స్ఫారం ఏర్పాటు చేశారని తాగునీరుకుచర్యలు తీసుకుంటామని తెలిపారు.

సీఎంసహాయ నిధి చెక్కును అందజేసిన శాసనసభ్యులు

విశాలాంధ్ర-కావలి: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన రెండు లక్షల 17వేల రెండు వందల రూపాయలు చెక్కును శుక్రవారం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కావలి మున్సిపాలిటీ పరిధిలోని చౌదరి పాలెం కు చెందిన గొంది రామలక్ష్మమ్మ గత రెండు సంవత్సరాల నుండి మోకాలు నొప్పులతో బాధపడుతున్నారు. దీంతో కావలి శాసనసభ్యులు కృష్ణారెడ్డిని బాధిత కుటుంబ సభ్యులు కలిసి మోకాళ్ళ మార్పిడి చికిత్సకు ముందస్తుగా ఆర్థిక సహాయం ఇప్పించాలని కోరారు. దీనికి స్పందించిన శాసనసభ్యులు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వైద్య సేవలు కోసం రెండు లక్షల 17వేల 200 రూపాయల నగదు చెక్కును అందజేశారు. ముఖ్యమంత్రి ఆర్థిక సహాయ చెక్కును అందుకున్న కుటుంబ సభ్యులు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు బ్రహ్మా దేవంలో రెవెన్యూ గ్రామసభ

విశాలాంధ్ర-ముత్తుకూరు : గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూముల రి సర్వే కార్యక్రమంలో అవకతవకలు జరిగాయి అని భావించిన రైతులు ఈ రెవెన్యూ గ్రామ సభలో వాటిని సవరించుకునేందుకు అర్జీలు ఇచ్చుకోవచ్చని బ్రహ్మదేవం 1,2, సచివాలయాల కార్యదర్శి నాగరాజు, నారాయణలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ గ్రామసభలు నిర్వహించడం జరుగుతున్నది వాడు తెలిపారు.

తుమ్మల దొడ్డి డ్రైనెజ్, వర్షపు కాలువ సమస్యపై ఎంపిడిఓకి వినతి

విశాలాంధ్ర -రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీలోని తుమ్మల దొడ్డి లోని పెద్ద డ్రెనేజ్,32 వీధుల వర్షపు నీరు పోయే కాలువ బాగా డ్యా మెజ్ అయినదని,కాలువ డ్యామేజ్ కావడంతో వర్షం పడితే నీరు ఇళ్ళలోకి రావడం జరుగుతుందని 200ల కుటుంబాలు నివసిస్తున్నాయని,వర్షం వస్తె భయభ్రాంతులతో జీవనం గడుపుతున్నారని, పంచాయతీ నిధుల్లో తుమ్మల దొడ్డి కాలువను పట్టణంలోని డ్రెనెజ్ కాలువలను. మైన్ బజార్ లో అండర్ డ్రెనెజ్ ,వర్షపు డ్రెనెజ్ కాలువను ఏర్పాటు చెసెలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ భవాని కి వినతి పత్రం అందజేశామని ఆర్ష్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పఠాన్ నూరెనభి తెలియజేసారు.

7వ వార్డు సభ్యురాలికి అభినందనలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్య పనులలో 7 వార్డు సభ్యురాలు సయ్యద్ ఆరీఫాకు వార్డు స్థానికులు అభినందనలు తెలియ జేశారు. 7వ వార్డులో పారిశుద్ధ్యంలో గాని, డ్రెనేజ్,వీధి లైట్లు,ఎప్పటికప్పుడు బాధ్యతగా పంచాయతీ సర్పంచ్,కార్య దర్శితో మాట్లాడి త్వరితగతిన సమస్యలను పరిష్కరించడం, విద్యావంతురాలు,గుడ్ షఫర్ ఇంగ్లీష్ మిడియం పాఠశాల ఉపాధ్యాయురాలు కావడంతో వార్డు స్థానికులకు అన్ని విధాలా సమస్యలు పరిష్కరించతుండడంతో వారు అభినందనలు తెలియజేసారు.

కొమారి శ్రీనును పరామర్శించిన కావలి మాజీ శాసనసభ్యులు

విశాలాంధ్ర-కావలి రూరల్: కావలి రూరల్ మండలం అన్నగారి పాలెం పంచాయతీకి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు కొమారి రాజు సోదరుడు కొమారి శీను అనారోగ్యంతో హాస్పి టల్‌లో చికిత్స పొంది నెల్లూరులోని వారి నివాసం నందు విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా శుక్రవారం కావలి మాజీ శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వారి నివాసమునకు వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులపై చర్చించారు. అయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

శాసనసభ్యులకు గిరిజన సమస్యలు చెప్పిన మొగిలి కల్లయ్య

విశాలాంధ్ర- కావలి: స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం కావలి శాసన సభ్యులు దగ్గుబాటి వెంకట కృష్ణారెడ్డిని టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగలి కల్లయ్య మర్యాదపూర్వకంగా కలసి కావలి ట్రంక్ రోడ్ లో ఉన్న నక్కలోళ్ళ, గిరిజనులకు ఐటిడిఏ ద్వారా ఫ్యాన్సీ వస్తువులు అమ్ముకొని జీవించుటకు గాను బంకులు ఏర్పాటు చేయాలని విన్నవించారు. అలాగే 18వార్డ్ లోని శివాలయం రోడ్ లో సెంట్రల్ లైటింగ్, బ్రహ్మంగారి గుడి దగ్గర నుంచి వింత రమణారెడ్డి ఇంటి వరకు డ్రైనేజి సమస్య గురించి తెలిపారు. దానికి స్పందించిన శాసనసభ్యులు వారి సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

జీ తెలుగులోఈ ఆదివారం 'డబుల్ ఇస్మార్ట్',



విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించడంలో ఎప్పుడూ ముందుండే జీ తెలుగు ఈ వారం మరో కొత్త సినిమాతోవచ్చేస్తోంది. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, కావ్య థాపర్ జంటగా నటించిన మాస్ఎంటర్టైనర్ 'డబుల్ ఇస్మార్ట్' సినిమాను ఈ వారం వరల్డ్ టెలివిజ ప్రీమియర్‌గా అందిస్తోంది. అద్భుతమైన కథ, కథనంతో పాటుపూరీ జగన్నాథ్ డైరెక్షన్,రామ్ నట విశ్వరూపంతోడబుల్ఇస్మార్ట్,ఈ ఆది వారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో మాత్రమే! పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా కథ అంతర్జాతీయ మాఫియా డాన్ బిగ్ బుల్ సంజయ్ దత్ చుట్టూతిరుగుతుంది.అతను గ్లియోమా నిర్ధారణ అయినతర్వాత మరణంనుండితప్పించుకోవడానికి ఆరాటపడతాడు. అతని జ్ఞాపకశక్తిని మరొకరి మెదడుకు బదిలీ చేయడంవల్లఅతను అమరుడవుతాడనిఒకశాస్త్రవేత్త సూచించడంతో అందుకు సరిపోయేవ్యక్తికోసం అన్వేషణ మొదలవుతుంది.ఆఅన్వేషణలో హైదరాబాద్ లోని శంకర్ సరైన వ్యక్తిగా గుర్తించడంతో బిగ్ బుల్ మెమరీ ట్రాన్స్ ఫర్ జరుగుతుంది, ఆ తర్వాత ఏం జరుగుతుందనే విషయం తెలియాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే డబుల్ ఇస్మార్ట్ సినిమా చూడాల్సిందే. రామ్, కావ్య థాపర్ జంటగా నటించిన ఈ సినిమాలో సంజయ్ దత్, గెటప్ శ్రీను,అలీ,షాయాజీ షిండే,ఝాన్సీ వంటి నటులు కీలక పాత్రలు పోషించారు. యాక్షన్, కామెడీ, థ్రిల్లింగ్ కాన్సెప్ట్తో రూపొందిన ఈ మాస్ఎంటర్టైనర్ని జీ తెలుగు వేదికగా ఈ ఆదివారం మీరు తప్పకుండా చూడండి.

మహిళల ఆర్థికాభివృద్ధికి సబ్సిడీ రుణాలు

విశాలాంధ్ర- కావలి రూరల్ :కావలి వెలుగు కార్యాలయంలో శుక్రవారం కావలి మండల మహిళా సమాఖ్య సర్వ సభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశంలో వెలుగు-డి.ఆర్.డి.ఏ ద్వారా జరుగుతున్నటువంటి అన్ని రికవరీలు, ఇతర రెగ్యులర్ కార్యక్రమాలతో పాటు ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి హైయర్ ఆర్డర్ ఎంటర్ప్రైజెస్ గురించి గ్రామస్థాయిలో ఆహార పదార్థాలకు సంబంధించి తయారీదారులు ఎవరైనా బ్యాంకు ద్వారా లోన్ తీసుకునీ జీవనోపాధి పొందేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓసి/బిసి మహిళలు కానీ అయితే 30% సబ్సిడీ ,ఎస్సీ ఎస్టీ మహిళలు కానీ అయితే 35% సబ్సిడీ ఇస్తున్నారు. కాబట్టి ఈ కార్యక్రమాన్ని గ్రామీణ స్థాయికి తీసుకువెళ్లాలని తెలిపారు. ఓపెన్ నెట్వర్క్ డిజిటల్ కామర్స్ కు సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు చేస్తున్నటువంటి జీవనోపాదులు, ఆదాయ కార్యక్రమాలు వివిధ వృత్తులకు సంబంధించి మార్కెటింగ్ పరిస్థితి కల్పించే విధంగా డిజిటల్ మార్కెట్ కి అనుసంధానం చేసే క్రమంలో లబ్ధిదారులను గుర్తించి మార్కెటింగ్ కల్పించే విధంగా చేస్తున్న కార్యక్రమాల పట్ల పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. ఇదే విషయాన్ని అన్ని గ్రామాల్లో తెలియజేసి లబ్ధిదారులను గుర్తించి అతి త్వరగా మార్కెట్కు అనుసంధానం చేయాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా ఉల్లాస్ కార్యక్రమం గురించి కూడా అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ మాట్లాడుతూ 15 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు ఉన్నటువంటి నిరక్ష్యరస్యులైన మహిళలను మరియు గ్రామీణ ప్రాంతాల్లోని పేదలను గుర్తించి వారికి అక్షరజ్ఞానం తోపాటు డిజిటల్ మరియు ఇతర ఆర్థిక లావాదేవీలపై కనీస అవగాహన కల్పించాలని నిర్ణయించి దానికి సంబంధించిన సర్వే చేయడం మీద కూడా స్పష్టత ఇవ్వడం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ మహిళా సంఘాలు చాలా చైతన్యవంతంగా ఉన్నాయని సామాజిక, సాంఘిక సమస్యల పట్లవివిధ దురాచారాల పట్ల నిరుపేద ప్రజల్లో చైతన్యం కలుగజేసి నిజమైన మహిళా సాధి కారతను సాధించాలని కోరారు. ట్రాన్సుర్ అయిన టి.కాంతారావు, అలాగే సిసిలు టి.కోటేశ్వరమ్మ, కే.ధనలక్ష్మి,కే.విజయమ్మ, పి.రవికుమార్ ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమాన్ని ఏరియా కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు,ఏ.పి.మ్ పి.వి.కృష్ణారావు, సిసిలు షేక్.రసూల్, ఎన్.మల్యాద్రి, బి..ప్రసాద్, యస్.చిరంజీవి ఇలాగే ఎల్సిసిలు యన్.లక్ష్మి నర్సయ్య, యం.మాలకొండయ్య అకౌంటెంట్, నిర్మల 40 మంది వివోఏలు, 33 మంది ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి గ్రామసభలు కీలకం

విశాలాంధ్ర -మనుబోలు: గ్రామ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు నిర్వహిస్తున్నామని జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఆఫీసర్ డీఎస్ఎల్ఓ నాగ శేఖర్ తెలిపారు. శుక్రవారం మనుబోలు మండలం కాగితాలపూరు గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రీసర్వే లో పొరా పాట్లు జరిగినందున ప్రస్తుత ప్రభుత్వం వాటిని సరి చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహిస్తుందని తెలిపారు. విస్తీర్ణంలో పేర్ల నమోదులో తదితరులు ఏమైనా తప్పులు జరిగి ఉంటే రైతులు గ్రామసభల్లో అర్జీలు సమర్పిస్తే వాటిని విచారించి పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్య రాకుండా ఖచ్చితమైన రికార్డులను అందజేయడం జరుగుతోందని పేర్కొన్నారు. కాగితాలపూరు గ్రామంలో రెవిన్యూ సమస్యలు ఊహించని విధంగా భూ సమస్యలపై అర్జీలు రావడం విశేషం.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సుబ్బయ్య, మండల సర్వేలు శ్రీనివాసులు, రీ సర్వే డిప్యూటీ తాహసిల్దార్ మంజుల, వీఆర్వో వెంకయ్య సచివాలయ సర్వే ర్ ఫైరోజ్, టిడిపి నాయకులు: ఎడిచెర్ల వెంకట రమణారెడ్డి, చిట్టిబాబు, గోను దశయ్య, సుబ్బయ్య, వెడిచర్ల శ్రీనివాసులు రెడ్డి, భారీగా ప్రజలు మహిళలు అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యం వికటిస్తే....పట్టించుకోని వైద్యులు..!

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలో ప్రధమ చికిత్స కేంద్రాల పేరిట నిర్వహిస్తున్న వైద్యశాల ల నిర్వాహకులు స్థాయికి మించి స్టెరాయిడ్స్ యాంటీబయాటిక్స్ వాడుతూ సెలైన్లు కడుతూ చిన్నపాటి జ్వరానికి సైతం కోర్సు వాడాలని చిన్నపిల్లలకు కూడా క్యాన్‌లా కడుతూ స్వయంగా వారే తాము ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక గదులలో బల్లలు ఏర్పాటు చేసి వాటిపై పేషెంట్లకు సెలైన్లు కడుతూ అందిన కాడికి దోచుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. అక్కడ జరిగిన కొన్ని సంఘటనలు వల్లదూర ప్రాంత హాస్పిటల్లో చేరి ప్రణాలు దక్కించుకున్న పరిస్థితి ఏర్పడి బాలింతల ప్రాణాలు పోగొట్టుకున్న పరిస్థితులు ఏర్పడిన శరీర మంతా ఉబ్బిపోయి వొళ్ళంతా దద్దుర్లు ఏర్పడి వైద్యం వికటించి నానా యాతనలు ఎదుర్కొన్నటువంటి పరిస్థితులు ఏర్పడిన అధికారులకు వారిపై ఎందుకు అంత ఉదాసీనతఅర్థం కావడం లేదు ఏదో వార్త రాసిన ఒకటి రెండు రోజులు కొంచెం హడావుడి చేసి మల్ల వారిచే ముడుపులకు దాసోహం అయిపోయి మామూలుగా వదిలేస్తున్నారు. మండల కేంద్రమైన ఉలవపాడు లోని అంబేదర్ బొమ్మ కొంచెం పక్కన సాయినాథ మెడికల్ షాప్ నిర్వాహకులు పక్కనే ఒక రూమ్ ఏర్పాటు చేసి అందులో బల్లలు పరిచి స్వయంగా సెలైన్లు కడుతూ అధిక డోసులు వాడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు అదేవిధంగా వడ్డీ పాలెం సమీపంలో స్టేట్ బ్యాంక్ ఎటిఎం ఎదురుగా స్వయం ప్రకటిత డాక్టర్ నేరుగా వైద్యశాలన్ని నిర్వహిస్తూ వచ్చిన ఏ పేషెంట్ కైనా టైఫాయిడ్ రిపోర్ట్ 1.6 ప్యాకేజ్ 10000 ఫిక్స్ వసూలు చేస్తున్న ఇవన్నీ బహిర్గతమైనప్పటికీ ఆధారాలతో సహితం వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారి పనితీరులో గాని వీరి ప్రవర్తనలో గాని ఎలాంటి మార్పులు రావటం లేదు. ఇకనైనా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి వీరిపై ఇప్పటికే మీకోసం వంటి పోర్టల్ లో పలువురు గ్రీవెన్స్ రైస్ చేసి ఉన్నప్పటికీ వీరిపై చర్యలు తీసుకోకపోవడం వారి దగ్గరికి వచ్చి మొక్కుబడిగా ఏదో పరిశీలించామంటే పరిశీలించామన్నట్టు వెళ్లడంపై పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి .ఇకనైనాఅధికారులు స్పందించాలని మామూళ్ల మత్తులో ఉన్న అధికారులు మత్తు విడాలని ప్రజల ప్రాణాలు కాపాడేందుకు కృషి చేయాలని బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

జస్టిస్ లక్ష్మణరావు పలువురికి ఆదర్శప్రాయుడు

విశాలాంధ్ర -కావలి : సామాజికవేత్త మాలకొండ రెడ్డి అలహాబాద్ హైకోర్టు చీఫ్‌జస్టిస్‌గా పనిచేసిన అంబటి లక్ష్మణరావు న్యాయవ్యవస్థకు వన్నె తెచ్చారని, ఆయన పలువురికి ఆదర్శప్రాయుడిగా నిలిచినారని లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. జస్టిస్ లక్ష్మణరావు 92 ఏళ్ల వయసులో మరణించడం సమాజానికి న్యాయ వ్యవస్థకి తీరని లోటుని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా పొన్నూరు మండలం వెళ్ళలూరు గ్రామంలో జన్మించి న్యాయ వాదిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్‌గా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. విశ్రాంత న్యాయ మూర్తిగా సామాజిక పరమైన సేవా కార్యక్రమాలు కూడా పాలు పంచుకున్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కి చైర్మన్ గా ఎన్నికల వ్యవస్థలో సంస్కరణ కోసం పనిచేసిన గొప్ప ప్రజాస్వామ్య వాది అని ఆయన సేవలను కొనియాడారు. జస్టిస్ లక్ష్మణరావు నీతి నిజాయితీకి నిలువుటద్దమని నిరాడంబరముగా జీవిస్తూ ఆదర్శవం తమైన సమాజం నిర్మాణానికి తన వంతు కృషి చేసిన సామాజిక మేధావి అని ఆయన పలువురికి ఆదర్శప్రాయుడు వారిని మేధావులు న్యాయ వాదులు న్యాయమూర్తులు స్ఫూర్తిగా తీసుకొని సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని కోరారు.

నెల్లూరు కలెక్టరేట్ వద్ద ఇసుక సమస్యలపై జరిగిన ర్యాలీలో కావలి మాజీ శాసనసభ్యులు

విశాలాంధ్ర-కావలి:నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు జిల్లాలో భవన నిర్మాణ కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇసుక సమస్యలపై శుక్రవారం కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి నెల్లూరులో వీఆర్సీ సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహనికి నివాళులు అర్పించి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు . ఈ ర్యాలీలో ర్యాలీగా జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు సర్వేపల్లి మాజీ శాసనసభ్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి, కావలి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ ,మాజీ శాసనసభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వసుజ్యోతి చారిటబుల్ ట్రస్ట్ సేవలుఅభినందనీయం-నూనె వెంగయ్య

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: వసుజ్యోతి చారిటబుల్ ట్రస్ట్ పి.హెచ్‌పి అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం, బుజబుజ నెల్లూరు, నాగమ్మ కాలనీలోని స్వర్ణ దీపం చారిటబుల్ ట్రస్ట్ వృద్ధులఆశ్రమంలోని వృద్ధులకు నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డ్యూటీస్ సేవా సంస్థ అధ్యక్షులు నూనె వెంగయ్య పాల్గొని మాట్లాడుతూ సమాజసేవ కార్యక్రమాలలో వసుజ్యోతి చారిటబుల్ ట్రస్టు అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీ యమన్నారు. పేదలు, అనాధలు, నిరాశ్రయులను ప్రతి ఒక్కరూ ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరు సమాజంలో నిస్సహాయంగా ఉన్న ఇటువంటి వారినిగురించి ఆలోచించి నప్పుడు సమాజంలో మార్పు మొదలవుతుందన్నారు. యువతముఖ్యంగా ఇటువంటి కార్యక్రమాలు చేయడానికి ముందు రావాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వసుజ్యోతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జె.వసుంధర,రూడ్సారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, పి.హెచ్.పి జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, మహబూబ్ బాషా,రవి,విజయ సారధితదితరులుపాల్గొన్నారు.

స్మశానం అభివృద్ధి చేయటానికి ఎంపీడీఓకి జనసేన వినతి

విశాలాంధ్ర -మనుబోలు:మనుబోలు మండల ఎంపీడీవోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.గత ఐదేళ్ల వైసిపి పాలనలో మాజీ మంత్రి మాజీ శాసనసభ్యుడు కాకాని గోవర్ధన్ రెడ్డి ఆయన అనుచరులు ఐదేళ్లపాటు ఎక్కడ కూడా అభివృద్ధి చేయకపోగా ఎన్డీఏ కూటమి దెబ్బకి ఓడిపోయి సర్వేపల్లి నియోజకవర్గంలో నేడు మీడియా సమావేశాలు పెట్టి కాకి అరిసినట్టు మీడియా ముందు అరుస్తూ నువ్వేం చేసావ్ చెప్పు అంటే చేతులు పిసుక్కుంటూ ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని విమర్శిస్తూ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నాడు. ఎన్డీఏ కూటమిలో భాగంగా నేడు గ్రామపంచాయతీలలో అస్తవ్యస్తంగా ఉన్న స్మశానాల అభివృద్ధి గ్రామపంచాయతీల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది. నేడు గోవిందరాజుపురంలో స్మశానానికి దారి లేక కంపచెట్లతో నిండిపోయి ఉండడం, అక్కడ ఒక బోరు నిర్మాణం చేసి స్మశానని అభివృద్ధి చేయాలని మండల డెవలప్మెంట్ ఆఫీసర్‌కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు,వెంకటాచల మండలం నాయ కులు ఆస్తోటి రవి, సందూరి శ్రీహరి మనుబోలు మండల నాయ కులు జాకీర్, కంటే సుధాకర్, కంటే శ్రీలక్ష్మి,స్వామి, బిజెపి నాయకులు వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.